**Sakshi**

# 2011 గ్రూప్1 హాల్‌టికెట్లు విడుదల

## ఈనెల 13 నుంచి 23 వరకు పరీక్షలు
## ఏపీపీఎస్సీ ప్రకటన

**సాక్షి, హైదరాబాద్:** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈనెల 13 నుంచి నిర్వహించనున్న 2011 గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం నుంచి హాల్ టిక్కెట్లను విడుదల చేసింది. మెయిన్స్‌కు క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్లను 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పీఎస్సీ.ఏపీ.జీఓవీ.ఐఎన్' వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ కార్యదర్శి సాయి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 13 ఉదయం 8 గంటల వరకు వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు. ఈ పరీక్షలు 13 నుంచి 23 వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరగనున్నాయి. ఇదే తేదీల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా 2011 గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తోంది.

**13వ తేదీ పరీక్ష యథాతథం:** గ్రూప్1 పరీక్షలు 13 నుంచి ప్రారంభమవుతాయని ఏపీపీఎస్సీ ఇదివరకే షెడ్యూల్ విడుదల చేసింది. అయితే 13న బక్రీద్ పండగ ఉండడంతో తెలంగాణ ప్రభుత్వం ఆ రోజున జరగాల్సిన జనరల్ ఇంగ్లీషును 24కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఏపీపీఎస్సీ పరీక్షలు మాత్రం యథాతథంగా 13 నుంచే ప్రారంభమవుతాయని ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ ఉదయభాస్కర్ 'సాక్షి'తో బుధవారం పేర్కొన్నారు. పరీక్ష తేదీల్లో, సమయాల్లో మార్పు లేదని స్పష్టంచేశారు. మరోవైపు ఏపీపీఎస్సీ ఈ పరీక్షలకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలతో పాటు హైదరాబాద్ ప్రాంతంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసింది. తెలంగాణలోని అభ్యర్థులందరికీ హైదరాబాద్ కేంద్రాలను కేటాయించింది.

**2011 గ్రూప్1 మెయిన్స్ షెడ్యూల్**

| తేదీ | సబ్జెక్టు |
|---|---|
| 13.9.16 | జనరల్ ఇంగ్లీషు |
| 14.9.16 | పేపర్1-జనరల్ ఎస్సే |
| 17.9.16 | పేపర్2-చరిత్ర, భారత రాజ్యాంగం |
| 19.9.16 | పేపర్3-ఇండియన్ ఎకానమీ, ఏపీ ఎకానమీ |
| 21.9.16 | పేపర్4-సైన్స్ అండ్ టెక్నాలజీ |
| 23.9.16 | పేపర్5-డాటా అప్రిసియేషన్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ |